ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాలు తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను మెరుగుపరచాలని, భారత్‌ను భౌగోళిక సేవా రంగంలో ఒక కీలక శక్తిగా మార్చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2. జార్ఖండ్ లో మూడు రోజుల పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు తూర్పు సింగ్‌భూమ్, సరాయికేలా ఖర్సవాన్ జిల్లాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

3. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా, గౌచర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

4. తెలంగాణ రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ఈ ఉదయం ప్రారంభం అయ్యాయి.

**PM-CHIEF SECRETARIES:**

రాష్ట్రాలు తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను మెరుగుపరచాలని, భారత్‌ను భౌగోళిక సేవా రంగంలో ఒక కీలక శక్తిగా మార్చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. త్వరలోనే జాతీయ తయారీ మిషన్ (NMM) ప్రారంభిస్తామని, ప్రతి రాష్ట్రం దీనికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.

న్యూఢిల్లీలో  మూడు రోజుల పాటు    జరిగిన ఐదవ జాతీయ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల ముగింపు సదస్సును ఉద్దేశించి  ప్రధానమంత్రి మాట్లాడారు. "వికసిత భారత్ కోసం మానవ వనరులు" అనే ఇతివృత్తంతో ఈనెల 26వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఈ సదస్సు సాగింది. భారత్‌కు ఉన్న జనాభా లాభాన్ని ప్రస్తావిస్తూ , దేశ జనాభాలో దాదాపు 70 శాతం మంది పని చేసే వయస్సులో ఉన్నారని, ఇది చరిత్రలో అరుదైన అవకాశమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. దేశం తదుపరి తరం సంస్కరణలను అమలు చేస్తూ, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా ముందుకు సాగుతున్న సమయంలో ఈ సదస్సు జరుగుతోందని నరేంద్రమోదీ అన్నారు.

**NSD**

**PRESIDENT - JHARKHAND VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సాయంత్రం మూడు రోజుల పర్యటన నిమిత్తం జార్ఖండ్‌లోని రాంచీకి చేరుకున్నారు. ఈరోజు తూర్పు సింగ్‌భూమ్ , సరాయికేలా ఖర్సవాన్ జిల్లాల్లో పలు కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొంటారు. సంతాలీ భాష ఓల్ చికీ లిపి శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) జంషెడ్‌పూర్ 15వ స్నాతకోత్సవంలో ముర్ము ప్రసంగిస్తారు. ఈ రెండు కార్యక్రమాలలో పాల్గొనడానికి రాష్ట్రపతి రాంచీ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో జంషెడ్‌పూర్‌కు బయలుదేరి వెళతారు. పండిట్ రఘునాథ్ 1925లో ప్రారంభించిన ఓల్ చికీ ఉద్యమానికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, అఖిల భారత సంతాలీ రచయితల సంఘం, దిషోమ్ జహేర్థాన్ కమిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఓల్ చికీ లిపి శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలో పాల్గొనడానికి ముర్ము జంషెడ్‌పూర్ శివార్లలో ఉన్న కరండిహ్‌లోని దిషోమ్ జహేర్థాన్ ప్రాంగణాన్ని సందర్శిస్తారు. ఓల్ చికీ లిపి సృష్టికర్త అయిన పండిట్ రఘునాథ్ ముర్ముకు రాష్ట్రపతి నివాళులర్పిస్తారు.

**NSD**

## VIKSIT BHARAT G RAM G ACT

వికసిత్ భారత్ - రోజ్‌గార్ , ఆజీవికా మిషన్ (గ్రామీణ) హామీ: వికసిత్ భారత్ - జి రామ్ జి చట్టం గత ఏడు సంవత్సరాల సగటు కేటాయింపుతో పోలిస్తే , చాలా రాష్ట్రాలను 17 వేల కోట్ల రూపాయల నికర లబ్ధిదారులుగా మార్చే అవకాశం ఉంది. ఈ చట్టం ఇరవై ఏళ్ల నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 స్థానంలో వచ్చింది. స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) పరిశోధన నివేదిక ప్రకారం, ఈ చట్టం రాష్ట్రాలకు మొత్తం నిధుల పంపిణీని మెరుగుపరుస్తుంది. ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు వికసిత్ భారత్-జి రామ్ జి బిల్లును ఆమోదించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా వికసిత్ భారత్-జి రామ్ జి 2025 చట్టానికి ఆమోదం తెలిపారు. ఈ చట్టం గతంలో ఉన్న 100 రోజుల నుండి గ్రామీణ కుటుంబానికి 125 రోజుల వేతన ఉపాధికి హామీ ఇస్తుంది.

**NSD**

**VP-PUDUCHEERY VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఒకరోజు అధికారిక పర్యటన నిమిత్తం పుదుచ్చేరికి చేరుకున్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ , ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి, శాసనసభ స్పీకర్ ఆర్. సెల్వం , మంత్రులు విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతి కంబన్ కళైరంగంకు చేరుకున్నారు. అక్కడ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద కుమారగురుపల్లం నివాసితులకు ఇంటి తాళాల పంపిణీ కార్యక్రమంలో, పౌర సన్మాన కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి పాల్గొంటున్నారు.

**NSD**

**DAY UTTARAKHAND - CHOUHAN**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా , గౌచర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అంతకుముందు , నిన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గణేష్ జోషి కార్యక్రమ వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రైతులతో నేరుగా సంభాషి స్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని మొత్తం 95 అభివృద్ధి బ్లాకులలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుంది. రైతుల సమస్యలను

పరిష్కరించడానికి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి , రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రెండో గురువారం 'రైతు దినోత్సవాన్ని ' పాటించాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఈ ప్రారంభ వేడుకను ఈరోజు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి నిర్వహించనున్నారు.

**NSD**

**TELANGANA - WINTER SESSION**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ఈ ఉదయం ప్రారంభం అయ్యాయి. కృష్ణా, గోదావరి నదులకు సంబంధించిన నీటి పంపకాల సమస్యలపై సభలో సమగ్ర చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో నదీ జలాల పంపకాల సమస్యలపై చర్చిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే . రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జరుగుతున్న ఈ సమావేశాల నేపథ్యంలో , శాసనసభ, శాసనమండలి రెండూ తీవ్ర రాజకీయ పోరుకు సిద్ధమవుతున్నాయి. బీఆర్ఎస్ అధ్యక్షుడు , ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు ఈరోజు ప్రారంభ రోజున అసెంబ్లీకి హాజరయ్యారు.

**NSD**

**మండలి**

తెలంగాణ శాసన మండలి శీతాకాల సమావేశాల్లో భాగంగా ఈరోజు సమావేశమై పలు అంశాలపై చర్చ అనంతరం శుక్రవారానికి వాయిదా పడింది. తొలుత సభ ప్రారంభమైన వెంటనే మండలిలో మాజీ ఎమ్మెల్సీలు మాధవరం జగపతి రావు , అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు సంతాపం ప్రకటించారు. అనంతరం చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. కొత్తగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసి శాసన మండలికి తొలిసారి వచ్చిన వివేక్ వెంకటస్వామి , అజారుద్దీన్ లను సభకు పరిచయం చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశాలు పక్కనే పునర్నిర్మిస్తోన్న భవనంలో జరిగే అవకాశాలు ఉన్నాయని, పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని చైర్మన్ చెప్పారు.

**జీఎస్**

**SRI LANKA – EMERGENCY**

శ్రీలంకలో, దిత్వ తుఫాను తీరాన్ని తాకి తీవ్ర విధ్వంసం సృష్టించడంతో నెల రోజుల క్రితం ప్రకటించిన ప్రజా అత్యవసర పరిస్థితిని దేశాధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే పొడిగించారు. "ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, సమాజానికి అవసరమైన సరఫరాలు, సేవలను కొనసాగించడం" కోసం ఈ అత్యవసర పరిస్థితి కొనసాగింపును తెలియజేస్తూ అధ్యక్ష కార్యాలయం కార్యదర్శి ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. సహాయక చర్యలు అందించడానికి సైన్యంతో సహా అన్ని సహాయక సంస్థలను సమన్వయం చేయడానికి ఈ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఈ అత్యవసర ఉత్తర్వు కింద మీడియా తో సహా 15 వివిధ సేవలను అత్యవసర సేవల్లో చేర్చారు.

**NSD**

**IMD-WEATHER:**

హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఈనెల 31వ తేదీ వరకు దట్టమైన పొగ మంచు అలుముకుంటుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈశాన్య భారత్, ఉత్తరాఖండ్, తూర్పు మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతంలో కూడా పొగ మంచు అలుముకుంటుంది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు తీవ్రమైన చలి ఉండే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, జాతీయ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో కాలుష్యం ఈ ఉదయం తీవ్రమైన పరిస్థితికి చేరుకుంది. ఉదయం 6 గంటలకు వాయు నాణ్యత సూచి 403 గా నమోదైనట్లు కేంద్ర కాలుష్యం నియంత్రణ బోర్డు తెలియజేసింది.

**NSD**

## J&K-NATIONAL CHAMPIONSHIP

జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియం స్కేటింగ్ రింక్‌లో 17వ జూనియర్ రోల్ బాల్ జాతీయ ఛాంపియన్‌షిప్ ఈరోజు నుండి ప్రారంభమవుతుంది. 26 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల నుండి సుమారు 600 మంది క్రీడాకారులు , అధికారులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు.

ఈ జాతీయ స్థాయి  పోటీల్లో యువతలో రోల్ బాల్‌ను ప్రోత్సహించడం  , ఈ ప్రాంతంలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడం లక్ష్యంగా ఉంది.

**NSD**

**WOMEN'S CRICKET**:

భారత్, శ్రీలంక మహిళా జట్ల మధ్య తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో నిన్న జరిగిన నాలుగో  టీ20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందు బ్యాటింగ్ చేసిన భారత  మహిళల జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది.

**NSD**

**SHUKLA MP-I 29.12.2025**

**PM-CHIEF SECRETARIES**

Prime Minister Narendra Modi has called upon the States to encourage manufacturing, boost 'Ease of Doing Business' and make India a Global Services Giant. Mr Modi said that soon India would be launching the National Manufacturing Mission (NMM) and every State must give this top priority and create infrastructure to attract global companies. The Prime Minister said this while addressing the fifth National Conference of Chief Secretaries in New Delhi, which concluded yesterday. The three-day Conference began on the 26th of this month on the theme of Human Capital for Viksit Bharat. Highlighting India's demographic advantage, the Prime Minister stated that nearly 70 percent of the population is in the working-age group, creating a unique historical opportunity which, when combined with economic progress, can significantly accelerate India's journey towards Viksit Bharat. The Prime Minister said that India has boarded the "Reform Express", driven primarily by the strength of its young population, and empowering this demographic remains the government's key priority.

Prime Minister remarked that the Conference is being held at a time when the country is witnessing next-generation reforms and moving steadily towards becoming a major global economic power. Noting that Viksit Bharat is synonymous with quality and excellence, Mr Modi urged all

stakeholders to move beyond average outcomes. Emphasising quality in governance, service delivery and manufacturing, the Prime Minister stated that the label "Made in India' must become a symbol of excellence and global competitiveness. In his address, the Prime Minister said that that India must pursue self-reliance with zero defect in products and minimal environmental impact, making the label 'Made in India' synonymous with quality and strengthen the government's commitment to 'Zero Effect, Zero Defect.' He urged the Centre and States to jointly identify 100 products for domestic manufacturing to reduce import dependence and strengthen economic resilience in line with the vision of Viksit Bharat. The Prime Minister emphasised the need to map skill demand at the State and global levels to better design skill development strategies.

For livelihoods of youth, he observed that tourism can play a huge role. He urged the States to prepare a roadmap for creating at least one global level tourist destination and nourishing an entire tourist ecosystem. Mr Modi said that it is important to align the Indian national sports calendar with the global sports calendar. He said, as India is working to host the 2036 Olympics, it needs to prepare infrastructure and sports ecosystem at par with global standards. He observed that young kids should be identified, nurtured and trained to compete at that time. He urged the States that the next 10 years must be invested in them, only then will India get desired results in such sports events.

Prime Minister also emphasized that as India aspires to be the food basket of the world, there is a need to shift to high value agriculture, dairy, fisheries, with a focus on exports. He urged the States to use Gyan Bharatam Mission for digitization of manuscripts. He said that States may start a Abhiyan to digitize such manuscripts available in States. Once these manuscripts are digitized, AI can be used for synthesizing the wisdom and knowledge available. The Prime Minister also said that all States and UTs must prepare capacity building plan along with the Capacity Building Commission.

In the conclusion, Prime Minister Narendra Modi said that every State must create 10-year actionable plans based on the discussions of this Conference with 1, 2, 5 and 10 year target timelines wherein technology can be utilized for regular monitoring. The three-day Conference emphasized on special themes which included Early Childhood Education; Schooling; Skilling; Higher Education; and Sports and Extracurricular Activities recognizing their role in building a resilient, inclusive and future-

ready workforce.

**CB/ADARSH/ANAND/0339**

**SHUKLA :: AARTI MP-I 29.12.2025**

**PRESIDENT - JHARKHAND VISIT**

President Droupadi Murmu arrived in Ranchi yesterday evening on a three-day visit to Jharkhand. She will attend several programmes in East Singhbhum and Saraikela Kharsawan district today. More from our correspondent:

**VC- SHILPI**

***President Droupadi Murmu will today attend the centenary celebrations of the Ol Chiki script of the Santhali language and address the 15th convocation ceremony of the National Institute of Technology (NIT) Jamshedpur. The President will proceed for Jamshedpur today on a special helicopter from Ranchi to attend both these programs. She will visit the Dishom Jaherthan courtyard in Karandih on the outskirts of Jamshedpur in East Singhbhum district to attend the closing ceremony of the centenary celebration of Ol Chiki script, being jointly organised by All India Santhali Writers' Association and Dishom Jaherthan Committee to mark 100 years of Ol Chiki movement launched in 1925 by Pandit Raghunath Murmu. Besides, the President will also pay her tributes to Pandit Raghunath Murmu, the creator of the Ol Chiki script. Thereafter, the President will attend the 15th convocation ceremony of NIT Jamshedpur in Adityapur area of Saraikela Kharsawan district in the afternoon. Later in the day she will return to Ranchi. Tomorrow, President Murmu will visit Gumla to address an Antarrajyiya Jansanskritik Samagam Samaroh-Kartik Jatra - an interstate folk cultural gathering. The President will leave for Delhi on Tuesday. Shilpi, Akashvani News, Ranchi.***

**<><>SHILPI, RANCHI, MAIL, 0630 HRS**

**SHUKLA :: AARTI MP-I 29.12.2025**

**TELANGANA - WINTER SESSION**

The winter session of the Telangana State Legislature will begin today. The house is likely to witness a detailed discussion on water-sharing issues relating to Krishna and Godavari Rivers. Chief Minister A Revanth

Reddy has already said the river water sharing issues will be discussed during the session.

Both the Legislative Assembly and Legislative Council are gearing up for a high-decibel political showdown, with the session taking place after the local body elections in the state. Opposition BRS president and Leader of the Opposition, K Chandrashekhar Rao is expected to attend the Assembly on the opening day. The BRS has drawn up an action plan to mount a sustained offensive against the government, particularly on irrigation, river water sharing, stalled projects and unfulfilled promises.

The ruling Congress has announced that the Assembly will discuss irrigation projects in undivided Andhra Pradesh, works executed during the BRS regime, post-bifurcation expenditures and initiatives taken over the past two years among others. However, the Business Advisory Committees (BACs) of both the houses are scheduled to meet in the afternoon to finalise the duration and schedule for the session.

The BJP demanded a longer Session, for ensuring detailed discussion on a wide range of public issues. Party State President N Ramachander Rao following a meeting with party MLAs and MLCs said, BJP will raise a strong voice against the alleged incompetent rule of the Congress and will expose the failures of the government.

**M S LAKSHMI, HYDERABAD, MAIL/0705**

**SHUKLA MP-II 29.12.2025**

**SRI LANKA - EMERGENCY**

In Sri Lanka, President Anura Kumara Dissanayake has extended the state of public emergency declared a month ago when the Ditwah cyclone made its landfall, leaving a trail of destruction. The gazette notifying the extension by one month was issued by the Secretary to the President to ensure "protection of public order and the maintenance of supplies and services essential to the life of the community." The emergency was declared to coordinate all relief agencies, including the military, to deliver rescue and relief assistance. Fifteen different services, including media, were included as essential services under the emergency order.

**VISHAL/PTI/0800**

**BHUPENDRA:: KAMINI DP-I 29.12.2025**

**VP-PUDUCHEERY VISIT**

Vice President CP Radhakrishnan arrived in Puducherry today on a one-day official visit. He was accorded a warm reception at the airport by Puducherry Lieutenant Governor K. Kailashnathan, Chief Minister N. Rangasamy, Legislative Assembly Speaker R. Selvam, and Ministers. The Vice President then proceeded to Kamban Kalaiarangam, where he is participating in a civic reception and distribution of house keys to tenement dwellers of Kumaragurupallam under the Smart City Project.

<><><>**Bibin S Nath, Puducherry, MAIL/1047 HRS**

**SHUKLA :: AARTI DP-I 29.12.2025**

**DAY UTTARAKHAND - CHOUHAN**

Union Agriculture Minister Shivraj Singh Chauhan will participate in the State-Level Farmers' Day program today in Gauchar, Chamoli district, Uttarakhand. Earlier, yesterday, the state Agriculture Minister Ganesh Joshi inspected the arrangements at the venue. He stated that the program will provide a platform for direct interaction with farmers. The event will also be broadcast live across all 95 development blocks of the state.

He further mentioned that to address farmers' issues and raise awareness about government schemes, the state government has decided to observe the "Farmers' Day" on the second Thursday of every month. The inaugural celebration will be conducted today by the Union Agriculture Minister along with the state Chief Minister.

**Sakshi Singh, Dehradun, mail/0830**

**BHUPENDRA:: KAMINI DP-II 29.12.2025**

**J&K-NATIONAL CHAMPIONSHIP**

17th Junior Roll Ball National Championship will commence from today at the Mulana Azad Stadium Skating Rink in Jammu. Around 600 players and officials from 26 States and Union Territories will participate in the championship. The national-level event is aimed at promoting Roll Ball among youth and strengthen the sports culture in the region. Organisers said that the championship reflects Jammu's growing profile as a hub for major sporting events.

**<><><> N. Gulshan Raina/Jammu/MAIL/1036 HRS**

**BS DP-I 29.12.2025**

**VIKSIT BHARAT G RAM G ACT**

The Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin): Viksit Bharat - G RAM G Act is likely to make most of the states net gainers of 17 thousand crore rupees as compared to the average allocation of the last seven years. The Act has replaced the twenty-year-old Mahatma Gandhi National Rural Employment Guarantee Act, 2005. According to a research report by the State Bank of India, (SBI), the act will improve overall fund distribution to states.

The report highlighted that the restructuring of the earlier MGNREGA through the Viksit Bharat G-RAM G framework seeks to integrate transformative practices and strategies. The focus will be laid on addressing challenges related to competitive project identification, productive asset creation, enhanced income generation, and an efficient monitoring mechanism. Authored by SBI Chief Economic Advisor Dr. Soumya Kanti Ghosh, the report pointed out that Viksit Bharat - G RAM G Act aims to address structural weaknesses while strengthening employment generation, transparency, planning, and accountability at all levels.

During the recently concluded winter session, the Parliament had passed the Viksit Bharat-G RAM G bill. President Droupadi Murmu has also given her assent to the Viksit Bharat-G RAM G Bill, 2025. The act guarantees 125 days of wage employment per rural household from previous 100 days.

**<><>ANKIT/DIPENDRA/1119**

**SHUKLA MP-I 29-12-2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange warning for dense to very dense fog conditions over Himachal Pradesh, Punjab, Haryana, Chandigarh, Delhi, Uttar Pradesh and Bihar till 31st of this month. Dense fog conditions are likely to prevail today over Northeast India, Uttarakhand, East Madhya Pradesh, Odisha, and Sub Himalayan West Bengal. The Met department has also forecast cold wave conditions for today in parts over Delhi, Haryana, Chandigarh, Chhattisgarh, Madhya Pradesh and Punjab. According to the Weather Agency Uttar Pradesh and Uttarakhand are expected to experience a cold day today. IMD further predicted thunderstorms and lightning over Andaman and Nicobar Island

during the next 2-3 days. Meanwhile, the air quality in Delhi-NCR deteriorated and was registered in the severe category this morning. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 403 as of 6 AM today.

**PRIYA/0622HRS**

**T-20 CRICKET**

In Women's Cricket, India successfully defended a massive target of 222 to clinch a 30-run victory over Sri Lanka in the fourth T20I of the five-match series at Thiruvananthapuram last night, extending their unassailable lead to 4-nil. Having already sealed the series, India produced another dominant all-round performance, first piling up a mammoth 221 for 2 in their 20 overs before restricting Sri Lanka to 191 for 6 in the stipulated twenty overs. Smriti Mandhana scored 87 runs and was declared Player of the Match. Mandhana also completed her 10,000 runs in women's international cricket. The left-handed batter became the fourth woman batter after Mithali Raj, Suzie Bates and Charlotte Edwards and the second Indian after Mithali to achieve the 10,000-run milestone. The fifth and final match of the series will be played tomorrow at the same venue.